తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
23.02.2025 | పేజీలు : 08
Follow :

# సరిచేయని తూము..
# దిగువకు లీకవుతున్న నీరు..

పంటపొలాలు మునిగి
తీవ్రంగా నష్టపోతున్న రైతులు

ఇప్పటికైనా తూమును సరిచేయాలని వినతి

మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి మల్కపేట రిజర్వాయర్ నిర్మాణపనుల్లో భాగంగా నిర్మించిన కట్ట యొక్క తూము సరిచేయకపోవడంతో అందులో నుంచి నీరు దిగువన ఉన్న పంట పొలాలకు వెళ్తుండటంతో అవి మునిగి రైతుల నష్టపోతున్నారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పంట వేసుకుంటున్న రైతులు నీటి ప్రవాహంతో వరి కొట్టుకుపోవడంతో ప్రత్యామ్నాయంగా జెసిపితో కిలోమీటర్ పొడవున కాలువ చేసి నీటిని చెరువులోకి పంపించడం జరుగుతుంతోంది. ఇప్పటికైనా అధికారులు గమనించి తూమును సరిగ్గా బిగించాలని దిగువనున్న రైతులు కోరుతున్నారు. - కొనరావుపేట(జనంసాక్షి)





# ఎన్నికల విధుల్లో సిబ్బంది సమయపాలన పాటించాలి

**నిర్ధిష్ట సమయానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకోవాలి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్ట భద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గం ఏం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని ఎన్నికల మెటీరియల్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసిడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది సకాలంలో ఎన్నికల సామాగ్రి తీసుకునేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, ఎన్నికల సామాగ్రి సేకరించి పరిశీలించుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులకు హాజరుకాని సిబ్బంది పై ఎన్నికల నియమావళి మేరకు సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఏమైనా సందేహాలు, సమస్యలు, ఇబ్బందులూ ఉంటే శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు ఈ శిక్షణ సమయంలో బ్యాలెట్ బాక్స్ సీలింగ్ ప్రక్రియ ప్రాక్టికల్ గా నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పై మాస్టర్ శిక్షకులు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం పాల్గొన్నారు.

**సోమవారం నాటి ప్రజావాణి రద్దు**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి వచ్చే సోమవారం అనగా 24-2-2025 నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్

మిగతా 2లో..

# ఈ శివయ్యను మరిచి పోయారా?

రంగులు లేక వెలసిపోతున్న శివుడి విగ్రహం

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 25 నుండి 27 వరకు మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రాజన్న ప్రధానాలయంతో పాటు పరిసరాలలో రంగులు వేశారు.విద్యుత్ దీపాలతో అలంకరించేందుకు సమయత్వం అవుతున్నారు. మరో రెండు రోజుల్లో జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అయితే పడమర ద్వారం వద్ద ఏర్పాటుచేసిన శివుడు విగ్రహానికి రంగులు వేయకుండా మర్చిపోయారు. శివుడి విగ్రహం రంగులు వెలిసిపోయి విలవిల పోతుంది. జాతర సందర్భంగా శివుడు విగ్రహానికి రంగులు వేయకపోవడంపై భక్తులు ఆలయ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)



# పకడ్బందీగా పోలింగ్

**ఎన్నికలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ఫిబ్రవరి 22(జనంసాక్షి) : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి



నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన

మిగతా 2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

**కేంద్రమంత్రి బండి సంజయ్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** పెద్దపల్లి జిల్లా పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర హెూమ్‌శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, కామారెడ్డి శాసన సభ్యులు కాటేపల్లి వెంకటరమణరెడ్డి, గోమాసే శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణరెడ్డి,కాసిపేట లింగయ్య,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అధ్యక్షతన నందన గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లాలోని నియోజకవర్గాల ప్రభారీలు, మండల ప్రభారీలు, మండల అధ్యక్షులు, బూత్ కమిటీ నాయకులకు దిశ నిర్దేశం చేస్తూ బిజెపి పార్టీ రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే దిశగా ఎమ్మెల్సిలను గెలిపించే దిశగా ముందుకు వెళ్లాలని కోరుతూ కేంద్ర హెూం సహాయక మంత్రి



బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి, కందుల సంధ్యారాణి,జిల్లా ఇంచార్జిలు ,ప్రభారీలు,మండల అధ్యక్షులు, నియోజకవర్గాల కన్వీనర్లు, బూత్ కమిటీ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఆర్‌పీ చెల్లించాలి




**సీఎండిని కోరిన సీఎంఓఏఐ..**

**సింగరేణి అధికారుల సమస్యలపై సీఎండితో సమావేశం..**

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి భవన్ హైదరాబాద్ ఆఫీసులో శనివారం సీఎండీ ఎన్.బలరాంను అధికారుల సంఘం నాయకులు కలిశారు.అధికారుల వేతనాల్లో భాగమైన పీఆర్‌పీ (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే) 2022-23 సంవత్సరపు మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.కోల్ ఇండియా సంస్థలో గత సంవత్సరం జూన్ నెలలోనే చెల్లించగా, సింగరేణి అధికారులకు

మిగతా 2లో..



## రంజాన్‌కు ఏర్పాట్లు చేయండి

**మున్సిపల్ కమిషనర్‌కు పట్టణ ముస్లిం కమిటీ వినతి**

**వేములవాడ(జనంసాక్షి):**వచ్చే నెలమార్చి 1 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో ఆంతర్యం లేకుండా నీటి సరఫరా చేయాలని, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్ఘాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కమిషనర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని పట్టణ ముస్లిం కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ అధ్యక్షుడు నవాబ్ ఖాన్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, మహమ్మద్ బషీర్,ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఉమర్, కోశాధికారి ముషాహిద్, మొహమ్మద్ సత్తార్,మతపెద్దలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

హెచ్‌ఆర్సీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య



వేములవాడ(జనంసాక్షి):తెలంగాణలో మానవ హక్కుల పై న్యాయవాదులు, న్యాయమూర్తులతో పాటు ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవ హక్కులపై అవగాహన లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించడానికే మానవ హక్కుల కమిషన్ ఏర్పడిందని, హక్కులను కాలరాసే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మానవ హక్కుల కమిషన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, లింగాల నారాయణరావు, జి శ్రీనివాస్ ,బొజ్జ నరేష్, సుదర్శన్ ,నాగేంద్ర బాబు, జనార్దన్ మహిళ న్యాయవాదులు అన్నపూర్ణ ,సుజాత ఉన్నారు.

## ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో...

**- ముందుకొస్తున్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి పట్టం కట్టండి**


**- నిరుద్యోగ సమస్య తీరాలంటే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**



వేములవాడ(జనంసాక్షి):ప్రజలకు మంచి సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో వస్తున్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి రాబోయే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టాభద్రులు అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కుమార్తె సుచిత్ర అభ్యర్థించారు. శనివారం బిజెపి రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. అంజిరెడ్డి ఇప్పటికే ఎస్సార్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారాని, పట్టభద్రుల సమస్యలు తీరాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిరుద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా అంజిరెడ్డి కృషి చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు కార్యకర్తలు వివిధ పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు ప్రమాదకరంగా కరెంటు వైర్లు

వెంటనే తొలగించాలని నిరసన



**ముస్తాబాద్ (జనంసాక్షి):** ముస్తాబాద్ నుండి మద్ది కుంట దారిలో విద్యుత్తు వైర్లను ప్రమాదకరంగా తాటి చెట్ల పైనుండి వేశారని వాటిని తొలగించాలని గీతా కార్మికులు డిమాండ్ చేశారు .ఈత చెట్టు తాటి చెట్లను నమ్ము కొని జీవనం సాగిస్తున్నామని, తమ పొట్ట కొట్టొద్దని అధికారులు వేడుకుంటున్నారు కార్యక్రమంలో మద్దికుంట గీతా కార్మికుల సంఘం అధ్యక్షు లు కదిరి శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిష్టా గౌడ్, బాలకిషన్ గౌడ్ ,ప్రశాంత్ గౌడ్, రాజేష్ గౌడ్, బత్తిని శ్రీను పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమయపాలన పాటించాలి



**ముస్తాబాద్ (జనంసాక్షి):**అంగన్వాడి టీచర్లు ఆయాల సమయపాలన పాటించాలి సమన్వయంతో పనిచేసే పిల్లలపై ప్రత్యేక నిర్వహించి ఆరోగ్యవంతులుగా మార్చాలని సిరిసిల్ల ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఉమా రాణి పేర్కొన్నారు ముస్తాబాద్ గూడెం సెక్టార్లలో ని ఆయాలకు ఏర్పాటుచేసిన సమావేశంలో సిడిపిఓ పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు అంగన్వాడి ఆయాలు విధిగా సమయపాలన పాటించాలని కేంద్రాలకు వచ్చే పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలని ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లల సంఖ్య పెంచాలి. పిల్లలు గర్భిణీ గంటలకు చేసే వంటలు పరిశుభ్రత పాటించి రుచికరంగా ఆహారాన్ని అందించాలని కోరారు అంగన్వాడీ టీచర్లు అంగనవాడి వేల్పులతో ప్రమోషన్ నియామకము ట్రాన్స్ఫర్లను పొందడానికి ఉన్న నియమ నిబంధనల గురించి సిడిపిఓ వివరించారు.ముస్తాబాద్ మండల సూపర్వైజర్ అంజలి తోపాటు మండలంలోని వివిధ గ్రామాల ఆయాలు పాల్గొన్నారు

## టీజి సెట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

– గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి



పెద్దపల్లి,ఫిబ్రవరి 22(జనంసాక్షి) : ఈ నెల 23న జరిగే టీజి సెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం గోదావరిఖనిలో ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే టీజీ సెట్ పరీక్షకు 528 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకుని,అందులో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు.పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ రైటింగ్ ప్యాడ్ బాల్ పాయింట్ పెన్ లాంటివి వెంట తీసుకొని రావాలని, పరీక్ష ప్రారంభమయ్యే ముందు బబ్లింగ్ విషయంలో కొన్ని సూచనలు ఇవ్వబడతాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

**ఆకట్టుకున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్.**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) : క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ,కోకో, వాలీబాల్, రన్నింగ్ మొదలైన క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు సైతం జాతీయస్థాయి లో రాణిస్తున్నారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు, వ్యాయామ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.




## కేదారేశ్వర్ స్వామి ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన



వేములవాడ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)ఈ నెల 25 నుండి 27 వరకు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ అనుబంధ అలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులసౌకర్యాలను ఈఓ కె వినోద్ శనివారం రోజు ఆలయ ఉద్యోగుల తో కలసి పరిశీలించారు. ఈ నేపథ్యంలో జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను సూచించారు. వీరి వెంట ఏఈ రామ్ కిషన్ రావు,పర్యవేక్షకులు వెంకటప్రసాద్ రావు ,సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ రావు ఉన్నారు.

## పీఆర్‌పీ చెల్లించాలి

ఇప్పటివరకు చెల్లించకపోవటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఈ8 ఇంటర్వ్యూలు పూర్తి చేయాలని, అధికారుల సమస్యల పరిష్కారానికి పెండింగ్ సమస్యల పట్ల ఈఈ సెల్ త్వరితగతంగా స్పందించేలా ఆదేశించాలని సీఎండీనిను కోరారు.యం.డి.సుభాని, ఇ.డి.(కోల్ ముమ్మెంట్), సెంట్రల్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోనుగోటి శ్రీనివాస్, అన్ని ఏరియాల ప్రెసిడెంట్స్,సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సీక్రెటరీ, ట్రెజరర్స్, కో అప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## పోలింగ్‌కు పకడ్బందీ చర్యలు

భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు.ఫిబ్రవరి 27న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి జి కృష్ణ, సీఐ కె .ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ ట్యాప్ లను వినియోగించుకోవాలి**

మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్ లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగునీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ది చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, ఏ.ఓ.శ్రీనివాస్, అందరూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది సమయపాలన పాటించాలి

ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండల ఎన్నికల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల విజ్ఞాపనలు తీసుకోవడానికి కలెక్టరేట్ లోని రూం నెంబర్ 25 లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల దరఖాస్తులు హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చని తెలిపారు.

## నియామకం



**కోనరావుపేట(జనంసాక్షి):** మండలానికి చెందిన పాకాల శ్రీకాంత్ గౌడ్ ను బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం ఉత్తర్వులు రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ జారీ చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలు గా బీసీ ఉద్యమంలో ఉంటూ బీసీ ల కోసం నిరంతరము పోరాడు తూ కింది స్థాయి నుంచి ఎన్నో పదవులు చేస్తూ మరియు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నా తనకు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించి నందుకు హర్షం వ్యక్తం చేస్తు తన నియామకంకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంఘం జిల్లా లో బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ బీసీ సమస్యల పై పోరాటం చేస్తానని తెలిపారు



## ఎమ్మెల్యేకు బడ్జెట్ సిఫార్సులు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధుల బృందం, జిల్లా కార్యదర్శి షోయబ్ ఉల్లాఖాన్ నేతృత్వంలో పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. 2025-26 తెలంగాణ బడ్జెట్‌లో విద్య, యువజన సంక్షేమానికి సంబంధించి పలు సిఫార్సులతో కూడిన పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. .తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలల అభివృద్ధిపై కూడా ప్రతినిధుల బృందం చర్చించింది. మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, బోధన సిబ్బందిని నియమించడం, మరియు అధునాతన బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడం అవసరమని వారు పేర్కొన్నారు. ఎస్ఐఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఖాజా అఫ్వాన్ మొహియుద్దీన్ మాట్లాడుతూ విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలస్తంభమన్నారు. ఎస్ఐఓ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

## ఇటుక బట్టీలకు ఉచితంగా ఎన్టీపీసీ యాష్

లోడింగ్ ఖర్చులు మాత్రమే చెల్లిస్తున్నాం

ఇటుక బట్టీల నిర్వాహకులు



**పెద్దపల్లి (జనంసాక్షి):** జిల్లాలో ఇటుక బటీలకు ఎన్టీపీసీ యాజమాన్యం యాష్ ఉచితంగానే అందిస్తోందని పెద్దపల్లి ప్రాంత ఇటుక బట్టీల యాజమాన్య సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంఎస్ఎం ద్వారా 114 యూనిట్ల యాష్ ఉచితంగా ఇటుకబట్టీలకు ఇచ్చేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించడంతో యాష్ వాడుతున్నామని పేర్కొన్నారు. బట్టీలకు తరలించే యాష్ వాహనాల్లో లోడింగ్ కోసం ఖర్చులు మాత్రమే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. బూడిద చెరువు వద్దకు వాహనాలు వెళ్ళడానికి రోడ్లు, వాటర్ క్యూరింగ్, లోడింగ్ తదితర ఖర్చుల కోసం మాత్రమే తాము డబ్బులు చెల్లిస్తున్నామని, ఎలాంటి అవినీతి అక్రమాలు జరగడం లేదని చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బటీలకు ఉచితంగా యాష్ ఇవ్వాలని అనేక సార్లు ప్రభుత్వం ద్వారా ఎన్టీపీసీ యాజమాన్యంపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగా మాకు మేలు జరిగిందని అన్నారు. ఉచితంగా యాష్ తీసుకెళ్లేందుకు ఎన్టీపీసీ యాజమాన్యాన్ని ఒప్పించి అనుమతి ఇప్పించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు బట్టీల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. బట్టీలకు సరఫరా అయ్యే యాష్ కు ఎవరూ తమవద్ద అక్రమంగా వసూల్ చేయడం లేదన్నారు. తమకు ఉచితంగా యాష్ అందిస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సిద్దయ్య, కొండయ్య, లక్ష్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి 'పోలీస్ దర్బార్'..

- పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్..



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ,క్యూఆర్‌టీ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో 'దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ హాజరై స్పెషల్ పార్టీ, సిబ్బందితో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్‌లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టీ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమశిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్బాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## 'ఖని'లో బెడెన్‌పావెల్ జన్మదిన వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**

స్థానిక ఆర్.సి.ఓ.ఏ. క్లబ్ ఎదురుగానున్న బెడెన్ పావెల్ పార్క్‌లో శనివారం స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ 168 జన్మదినం..వరల్డ్ థింకింగ్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఆర్.జి.1 ఏరియా డిజియం పర్సనల్ కిరణ్‌బాబు హాజరై బెడెన్ పావెల్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. డిజియం కిరణ్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో బెడెన్ పౌల్ ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని,దేశ సేవలో ఒక సైనిక వ్యవస్థవలే వీరి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా స్కౌట్ అండ్ గైడ్‌లకు శుభకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కౌట్, గైడ్స్‌లతో శాంతి ప్రగతి యాత్ర చేసారు. అనంతరం స్కౌటింగ్ గురించి వివిధ మెలుకువలను రెస్క్యూ టీం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి, ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు స్కౌట్స్, గైడ్స్‌కు వివిధ ఆటల పోటీలు, శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ కార్యక్రమములో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సీనియర్ పిఒ హనుమంత రావు, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, స్కౌట్స్, గైడ్స్ గట్టుమల్లు, కె.బుచ్చయ్య, ఎ.దేవేందర్, కుమార్, రాజయ్య, సాంబయ్య, స్వర్ణలత మరియు పాఠశాలల స్కౌట్ మరియు గౌడ్స్ విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



## మ్యాచింగ్‌గ్రాంట్ చెక్కు అందజేత..

**గోదావరిఖని, జనంసాక్షి:** విధులు నిర్వహిరస్తూ గని ప్రమాదంలో మరణించిన ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ ఇజ్జిగిరి ప్రతాప్ సతీమణి ఇజ్జిగిరి రాజేశ్వరి, వారి కుమారుడు ఇజ్జిగిరి రమేష్‌కు సింగరేణి ఉద్యోగుల కంట్రీబ్యుషన్ రూ.10,57,168 మ్యాచింగ్ గ్రాంట్ రూ.10 లక్షల చెక్కులను ఆర్‌జీ-1 ఏరియా జిఎం డి.లలిత్‌కుమార్ చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇజ్జిగిరి ప్రతాప్, ఎల్.హెచ్.డి ఆపరేటర్ విదులు నిర్వహిస్తున్న సమయం ప్రమాదవశాత్తు చనిపోవటం భాదకరమైన విషయమన్నారు. ఆయన కుటుంబానికి తీరనిలోటు అని సింగరేణి సంస్థ, ఉద్యోగులు తమవంతు భాద్యతగా కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.20,57,168 ఆయన కుమారునికి సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగంగా సుటబుల్ జాబ్ అసిస్టెంట్ ఫోర్మేన్ ఎలక్ట్రిషియన్ జిడికే.11వ గనిలో ఇవ్వటం జరిగిందని జియం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్‌బాబు, ఏజెంట్ చిలక శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సీనియర్ పిఒ హనుమంతరావు, సంక్షేమాదికారి రవీందర్, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిరసన

**రామగుండం, జనంసాక్షి:**

బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి బూడిద రవాణా విషయమై యాష్ పాండు సందర్శనకు వెళుతున్న క్రమంలో. పోలీసులు శనివారం అక్రమ అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ అంతర్గాం మండల కేంద్రంలో. బీ ఆర్ ఎస్ నాయకులు. అయన అనుచరులు నిరసన వ్యక్తం చేసారు. హరిణి వెంటనే పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలెంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ సత్యనారాయణకు సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ మర్యాదపూర్వకంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. సింగరేణిలోనే కీలకమైన డైరెక్టర్ (ఆపరేషన్స్)గా పదవి బాధ్యతలు చేపట్టటం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు భైద్య, గోపాల్‌సింగ్, కిరణ్‌బాబు, చంద్ర శేఖర్, సాయిప్రసాద్, చిలక శ్రీనివాస్, రమేష్,ఆంజనేయ ప్రసాద్, శివ నారాయణ, కుమారాస్వామి, బాస్కర్, హనుమంతరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'గాయత్రి'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**పెద్దపల్లి,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో (యుకెజి) విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని సిరి ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులు మరియు పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో ఈ ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎందుకంటే వారి ఉజ్వల భవిష్యత్ కి పునాది ఇక్కడే నిర్మితమవుతుందని, ఈ మూడు సంవత్సరాలు నర్సరీ, ఎల్ కె జి, యు కె జి తరగతుల్లోనే వారికి ముందు తరగతులకు అవసరమైన ప్రాథమిక జ్ఞానం లభిస్తుందన్నారు. యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ విజయ్, పిఇటి స్రవంతి, ఉపాధ్యాయినీలు సౌమిని, రాజమణి, ఆఫ్రీన్, రమ్య, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## చేపల చెరువులకు డి ఎల్ సి ఇవ్వాలి

అనుమతుల కోసం దరఖాస్తుదారుల నిరీక్షణ



**పెద్దపల్లి (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పెద్దపల్లి జిల్లాలో మంచినీటి చెరువుల నిర్వహణ నిమిత్తం డి ఎల్ సి ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇవ్వక పోవడం దురదృష్టకరమని పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు సమృద్ధిగా ఉన్న జిల్లాలో గత ప్రభుత్వం పొలాలకు బదులు చేపల చెరువులు తవ్వుకోవడానికి ప్రోత్సహించిన విషయం తెలిసిందే. కానీ మత్స్యశాఖ అధికారులు తమ నిర్లక్ష్యంతో ఇప్పటివరకు ఒక్కరికి కూడా డి ఎల్ సీ ఇవ్వకుండా ఎన్ ఎఫ్ డి బీ ద్వారా రావలసిన సబ్సిడీలు వర్తించక నిధులు వాపసు వెళ్లాయి. మంచినీటి చెరువులకు రైతుబంధు ఇప్పటివరకు వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసాను ఆపివేశారు. మత్స్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో సుమారు 40 నుండి 60 మంది చేపల చెరువులు తవ్వుకొని డి ఎల్ సి ఇవ్వకపోవడంతో సబ్సిడీలు రాక అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా మొత్తంలో నూతన మంచినీటి చేపల చెరువుల అనుమతి కొరకై 43 మంది రైతులు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. వీరి చేపల చెరువుల అనుమతి కొరకై 140/సి/2020 25.05.2021 ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో డి ఎల్ సి ఏర్పాటు చేయడం జరిగింది. రెండు విడుతలలో మొత్తం 53 దరఖాస్తులు తిరస్కరించారు. 33 మంది అర్హులై ఉన్నప్పటికీ చేపల చెరువుల నిర్మాణం చేయనందున తిరస్కరించడం జరిగింది. ఇవే కాకుండా ఎనిమిది మంది లబ్ధిదారుల ప్రతిపాదనలు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కు పంపారు. 47 చేపల చెరువుల నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ పద్ధతిని చూస్తే పెద్దపెల్లి జిల్లాలో చేపల చెరువుల నిర్మాణాలు చేయవద్దని ఏమైనా నిబంధనలు ఉన్నాయా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మత్స్యశాఖ అధికారులు డి ఎల్ సి లు ఇవ్వకపోవడం గల కారణాలను ప్రజలకు తెలియజేయాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించాలని చేపల చెరువుల డి ఎల్ సి ల కోసం అప్లికేషన్లు సమర్పించిన లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# మహిళా సంఘసభ్యులకు ఆరోగ్యం మరియు పోషణపై శిక్షణ



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని ఐకేపీ ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు.శనివారం మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘసభ్యులతో పాటు ఆరోగ్య కార్యకర్తలకు,గ్రామ సంఘ సహాయకులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలని దానికి సంబంధించి సూచనలు,సలహాలను పలు జాగ్రత్తలను గురించి అంశాల వారీగా మహిళా సంఘ సభ్యులకు వివరించడం జరిగినది.ఆరోగ్యం పోషణకు సంబంధించి మెలకువలను సవివరంగా అంశాల వారీగా మహిళా సంఘ సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఆకుకూరలు,కూరగాయలు, మాంసం,గుడ్లతో పాటు వివిధ పోషక విలువ గల ఆహారం ఏ విధంగా తీసుకోవాలో,అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి వివరించారు.మహిళల ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కుటుంబం ఆరోగ్యంగా ఉంటే గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా ఆరోగ్య తెలంగాణ ఏర్పడుతుందని తెలియజేయడం జరిగినది.అదేవిధంగా పలు అనారోగ్య సమస్యల సంబంధించి మహిళా సంఘాల సభ్యుల ద్వారా తెలుసుకొని దానికి సంబంధించి మెలకువలను ఏపీఎం జగదీష్ కుమార్ తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు శాంత పాలకవర్గంతో పాటు సీసీలు దత్తు,రమేష్, నారాయణ, సాయిలు, రషీద్, సుజాత,అకౌంటెంట్ రాజు, ఆపరేటర్ రవి,పలు గ్రామ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

- **సంత్ సేవలల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కథలాపూర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజనులతో కలసి సరదాగ నృత్యాలు చేశారు. అది శ్రీను మాట్లాడుతూ ప్రజలందరికి సంతు సేవాలాల్ 286 జయంతి శుభాకాంక్షలు తెలిపారు.గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరపున సంతు సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మహనీయుడు 286 సంవత్సరాల క్రితం జన్మించి గిరిజనులకు ఒక ఆరాధ్య దైవంగా మారారనీ,వారు చెప్పిన విధంగా మంచిని స్వీకరించి చెడును విడిచిపెట్టాలన్నారు.గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ముందు ఉంటందనీ,సంత్ సేవాలాల్ మహారాజ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పినట్లుగా అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారడానికి కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో లో మండలంలోని సేవలాల్ దీక్షపరులు బంజారా మహిళలు,సభ్యులు,కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, మరియు తోట్ల అంజయ్య, అజీమ్, వాకిటి రాజారెడ్డి,స్వామి రెడ్డి, పాల్గొన్నారు

# ఆపరేటర్ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తా

- **ఐఎన్టీయూసీ డివిజన్ ఉపాధ్యాక్షుడు శంకర్‌నాయక్**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్లను ప్రమోషన్ పరిష్కారించేలా యాజమాన్యంతో మాట్లాడుతానని ఐఎన్టీయూసీ డివిజన్ ఉపాధ్యాక్షుడు శంకర్ నాయక్ తెలిపారు. శనివారం ఓసీపీ-3 కృషి భవన్‌లో వివిధ విభాగాల కార్మికులను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇందులో ముఖ్యంగా గ్రేడ్-డి నుండి గేడ్-సి, గేడ్-సి నుండి గేడ్-బి ప్రమోషన్‌ల విషయం మినిమం అడ్వైజరీ వేజ్ బోర్డు మెంబర్ జనకప్రసాద్‌తో మాట్లాడడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రాత పరీక్ష నిర్వహించడానికి యాజమాన్యం ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఇఅండ్ఎం సెక్షన్లో ఎలక్ట్రీషన్లు, ఫిట్టర్లకు సరియైన పనిముట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారికి కొత్త టూల్స్ ఇచ్చేలాగా కృషి చేస్తానని, త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, కొంగ రవీందర్, మేకల శ్రీనివాస్,అశోక్, గట్టయ్య, ఓదెలు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలి

- **ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతపై జీఎం సమీక్షా**



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతపై ఏరియా జనరల్ మేనేజర్ బండివెంకటయ్య వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాత్రి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు జరిగిన సమావేశంలో ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసీపీ-3, వకీల్‌పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పని తీరు, విడి బాగాలు, పని స్థలాలు తదితర విషయాలు చర్చించారు. సంస్థ సీఅండ్ఎండీ ఎన్. బలరాం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, వీకేపీ ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డీజిఎం (వర్క్‌షాప్) ఎర్రన్న, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ బీ.చంద్రశేఖర్, డీజిఎం (స్టోర్స్) సుజన్ మెహ్రా, ఓసీపీ-3 సర్వే అధికారి నర్సింగరావు,ఎస్ఇ (పవర్ సిస్టమ్) నర్సింహులు, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జ్ జనార్ధన్, వీకేపీ గని మేనేజర్ పీ. రవికిరణ్ పాల్గొన్నారు.

# తప్పుడు ఫిర్యాదుతో ప్రైవేట్ అధ్యాపకుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తొలగింపు

- **తుది జాబితాలో ఉన్నవారి ఓట్లను యధావిధిగా ఉంచాలి : డాక్టర్ బాలు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తుది జాబితాలో ఉన్న ప్రైవేటు కళాశాలల అధ్యాపకులు ఉపాధ్యాయుల పేర్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదును కరీంనగర్ ఎలక్ట్రోలర్ అధికారికి ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని దీనివలన 350 మందిగా తుది జాబితాలో ఉన్న టీచర్ ఎమ్మెల్సీ ఓటు కలిగిన ఉపాధ్యాయుల అధ్యాపకులు అమూల్యమైన ఓటు హక్కును కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా అధ్యాపకులు ఉపాధ్యాయులు ఓటు హక్కును కోల్పోయారని,తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై విచారణ చేపట్టాలని,ఓటు కలిగిన వారికి కనీసమైన సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగించడం సరికాదని దీనిపైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# పరామర్శించిన కొండూరి రవీందర్ రావు



**ముస్తాబాద్, ఫిబ్రవరి (జనంసాక్షి):** హార్ట్ స్టంట్ శస్త్ర చికిత్స జరిగిన ముస్తాబాద్ పట్టణ బిఆర్ ఎస్పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేష్‌ను పరామర్శించిన నాఫ్స్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్ రావు మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, ముస్తాబాద్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి , మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ , తాళ్ల రాజు, కోడె శ్రీనివాస్, పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి గుడికి ఆర్థిక సాయం



**ముస్తాబాద్, ఫిబ్రవరి (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి గుడి నిర్మాణంలో భాగంగా ఈ రోజు స్లాబ్ వెయ్యడం జరిగింది , ఈ గుడి నిర్మాణ దాత అయిన బొత్త రవి కొండాపూర్ ఆలయ కమిటీ తరుపున సన్మానం చేయడం జరిగింది. బొత్త రవి కొండాపూర్ గ్రామంలో ఇంతకు ముందు కూడా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిధులను ఇవ్వడం జరిగింది, శివాలయానికి, ఎల్లమ్మ గుడికి విరాళాలు ఇవ్వడం జరిగింది. వారు ఇలాగే అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ఉండాలని కోరుతున్నాం అని, వారికి వారి కుటుంబానికి ఆ ఈశ్వరుడి అనుగ్రహం ఉండాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సర్ధాని నందం, ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్, కార్యదర్శి మంద బాల్ రెడ్డి, క్యాషియర్ నారోజు మహేష్ చారి, గౌరవ సలహాదారుడు ఆయినేని బాల్ రెడ్డి, దాసోజీ శ్రీనివాస్, గుడికందుల పాపి రెడ్డి,పెండ్యాల నారాయణ రెడ్డి,బండి నర్సయ్య,ప్రతాప రెడ్డి కొండయ్య, బాలయ్య, సుతారి భగత్ ,బాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన ఘటన నాగిరెడ్డిపేట గ్రామంలో చోటుచేసుకుంది.ఘటన స్థలాన్ని డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు కలిసి పరిశీలించి పంచనామా నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన పుల్ల మణెమ్మ నివాసపు పూరి గుడిసె శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు దగ్ధమైందని తెలిపారు.ఈ ఘటనలో ఆరు లక్షల నగదు,బంగారం,సైకిల్, బీరువా,ఆధార్ కార్డులు,పట్టా పాస్ పుస్తకాలు,బట్టలు వంట సామాగ్రి,బియ్యం ఇతర వస్తువులు కాలిపోయాయని డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వర్ పేర్కొన్నారు.మొత్తం సుమారు 8 ఆస్తి నష్టం వాటిలిందని అన్నారు.ఇట్టి వివరాలను ఉన్నత అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కార్తీక్,గ్రామ పెద్దలు లక్ష్మణ్ ఠాకూర్,సాయ గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఒత్తిడి రాగానే దిద్దుబాటు చర్యకు పూనుకున్నారు



**ముస్తాబాద్, ఫిబ్రవరి (జనంసాక్షి):** ముస్తాబాద్‌లోని లింగంగుంట నీటిని విడుదల చేసిన అధికారులు. విషయం తెలుసుకొని వెంటనే అక్కడికి చేరుకున్న అఖిలపక్ష నాయకులు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులతో మాట్లాడి వెంటనే గేటు మూసివేయాలని కోరారు. అధికారులు దిద్దుబాటు చర్యగా సిబ్బందికి చెప్పి గేటును మూయించారు. అయినా నీళ్లు లీకేజ్ అవుతుందటంతో గడ్డి కట్టలు, మట్టితో తొక్కించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లింగంకుంట గేటును ఎన్నడూ కూడా తెరవలేదని, కుంటనిండిన తర్వాత జాలు నీళ్లు బాగా వస్తయని ఆ నీరు ముస్తాబాద్ చెరువుకు చేరుతాయని అన్నారు. అధికారులు ఇలా నీటిని విడుదల చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేశారు. ముస్తాబాద్ కు త్రాగునీటికి సాగునీటికి దాదాపు 70% ఈ లింగంకుంట నీళ్లు ఉపయోగపడతాయని, అవగాహన లేమితో అధికారులు ఇలా చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, నరేంద్రచారి, రైతులు ఉప్పలయ్య, తిరుపతి, మల్లయ్య, శ్రీను తదితరులు.

# నేటి సమాజానికి ఆదర్శ పురుషుడు సంత్ సేవాలాల్

- జయంతి వేడుకలో బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



**కథలాపూర్: పిబ్రవరి 22 (జనంసాక్షి):**సంత్ సేవాలాల్ 286 జయంతి ఉత్సవాల్లో సేవలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడిన లక్ష్మీ నరసింహారావు, బంజారాల ఆదర్శ దైవమైన సంత్ సేవలాల్ ను స్పూర్తితో, ఆయన ఆశయాలకు అనుగుణంగా గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో బంజారాలను భాగస్వాములను చేశామని. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని అమ్మను పూజించాలే తప్పితే ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించిన గొప్ప వ్యక్తి సేవలాల్ మహారాజ్ అని, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుషుడయ్యారని గుర్తు చేశారు. యావత్ బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని, అతని బోధనలు బంజారా జాతి పురోగమించడానికి కృషి చేసినట్లు తెలిపారు. బంజారాల అభ్యున్నతి కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని, సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామని, హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధరావత్ ప్రకాశ్ నాయక్, ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, కమిటీ సభ్యులు లక్పతి నాయక్,దేవదాస్ నాయక్,నరేష్ నాయక్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవి,కిరణ్ రావు,భూమరెడ్డీ,దేవేందర్ రెడ్డి, సాయి రెడ్డి,వేంకటేశ్వర రావు, సాగర్ రావు, కిరణ్, రవీందర్,సాయన్న, మహేందర్, గంగాధర్, లింబాద్రి తదితరుల పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు
- యం.డి.తాజోద్దీన్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**దేశ మొదటి విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇతర నేతలు హాజరై అబుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ. దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలో అక్షరాస్యత శాతం పెంచి ఈ దేశాన్ని నాగరికత వైపు నడిపించిన మేధావి అబుల్ కలాం అని మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వారిని చిన్నచూపు చూస్తూ పరోక్ష దాడులకు దిగుతున్నారని, అబుల్ కలాం ఆశయ సాధనకోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, నేహాల్ అహమ్మద్, ముస్తాక్ , లాయిక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంరుద్దీన్, సలీమ్ ఉద్దీన్, కాజా ఖాన్, మహమ్మద్ చాంద్, షబానా మహమ్మద్, హనీఫ్, విక్టర్, కుర్రపోచయ్య ,అబ్దుల్ బారి, షహేన్షా, బషీరుద్దీన్, ఆరిఫ్ ఖాన్, వంగల విద్యాసాగర్, అజీమ్, ఇమామ్, అస్మత్ ,జమీల్ ఖాన్, కలీం, అక్బర్ ,మంద మహేష్, కుంభాల రాజకుమార్, వీర దేవేందర్, ముల్కల యోనా, నాగుల సతీష్, వనం రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహ



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ హనుమాన్ దేవాలయం ఆవరణలో శనివారం భజన మండలి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో అఖండ హరినామ 17వ సప్తహ కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యక్షులు విఠల్ మహారాజ్ మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాలుగా కాటేపల్లి గ్రామంలో సప్తహ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు (శనివారం) ప్రారంభమైన సప్తహ కార్యక్రమం వచ్చే నెల 1వ తేదీ (శనివారం) వరకు కొనసాగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో సప్తహాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచారం



**పిట్లం,ఫిబ్రవరి22,(జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటి అధ్యక్షుడు బొడ్ల రాజు,జుక్కల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఇమ్రోజ్,నాయకులు దయానంద్, మెయిన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ పాఠశాలలో కవల పిల్లల దినోత్సవం వేడుకలు




**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో శనివారం పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ ఆధ్వర్యంలో కవల పిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో మొత్తం 13 మంది కవల పిల్లలతో పాఠశాల యాజమాన్యం వేడుకలు నిర్వహించారు. ఒకే వేదికపైకి తెచ్చి చాకెట్లు, స్వీట్లు ఇచ్చి కవలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, పాఠశాల ప్రినిపాల్స్ శరత్ కుమార్, సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటన ప్రాథమిక పాఠశాల ఊటుపెల్లి



**కథలాపూర్ :ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని ఊటుపెల్లి ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఊటుపల్లి పక్క గ్రామమైన శ్రీ సీతారాముల వారి దేవాలయం వద్ద విద్యార్థులకు ఆటపాటలు డాన్స్ ప్రోగ్రాం నిర్వహించి. పిల్లలకు వన భోజనం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు మంచి భవిష్యత్తుకు ఆటపాటలు కూడా ఉండాలని ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరమేశ్వర్, అంబటి రవి, మహేందర్, కృష్ణారావు, శ్రీధర్, విష్ణు, గుండేటి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ప్రచారంలో కాంగ్రెస్



**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):**ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారి గెలుపు కోసం ముస్తాబాద్ మండలం లో ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండెల శ్రీనివాస్, శేఖర్, బద్దిపడగ ప్రతాప్ రెడ్డి, దేవ్ రెడ్డి, భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగట్టు జాతర ఆదాయం



**శంకరపట్నం,ఫిబ్రవరి 22 (జనంసాక్షి)** :కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరింద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శనివారం ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం ఈ.ఓ సుధాకర్ సమక్షంలో లెక్కింపు చేపట్టగా హుండీల ద్వారా రూ.4. 23.241లక్షల, టికెట్ల ద్వారా రూ. 2. 40లక్షలు, దుకాణాల వేలం పాట ద్వారా రూ.6.50లక్షలు, మొత్తము రూ.14.13.241లక్షల ఆదాయము చేకూరినట్లు ఈవో సుధాకర్ తెలిపారు. మిశ్రమ బంగారం రూపంలో 8గ్రా, 290 గ్రా. వెండి స్వామివారికి కానుకలు వచ్చాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో హుండీ లెక్కింపులో పాల్గొన్న జమ్మికుంట, ఇల్లంతకుంట దేవాలయాల స్వామివారి మహిళా సేవకులను చైర్మన్ మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గతేడాదితో పోలిస్తే ఆదాయం పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్ తో సహా డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సోషలిస్ట్ వ్యవస్థనే ప్రత్యామ్నాయం చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**సోషలిస్టు వ్యవస్థనే ప్రత్యామ్నాయం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పెట్టుబడుదారి వ్యవస్థకు సోషలిజమే ప్రత్యాన్మాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ అన్నారు 176 ఏళ్ల క్రితం వెలువడిన కమ్యూనిస్టు ప్రణాళిక నేటికీ అనుసరణీయమని అన్నారు.పార్టీ జిల్లా కార్యాలయంలో రెడ్బుక్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ రాజకీయ ముసాయిదాను సామూహిక పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక అసమానతలు సహజంగానే పెరుగుతున్నాయని, పేర్కొన్నారు. 2008లో అమెరికాలో వచ్చిన ఆర్థిక సంక్షోభం ప్రస్తుత ప్రపంచ సంక్షోభంగా మారిందని వివరించారు. నిరుద్యోగం పేదరికం పెరిగిందని, మరోపక్క కొంతమంది కార్పోరేట్ శక్తులు పెట్టుబడిదారుల దగ్గర సంపద పోగుపడుతోందని చెప్పారు. మనదేశంలో నేటికీ 85 కోట్ల మంది తెల్ల రేషన్ కార్డుల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, మరోపక్క ప్రపంచ కుబేరుల్లో అదాని అంబానీ లాంటి



వారు చేరుతున్నారని, వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు దీనికి కారణమని స్పష్టం చేశారు.సోషలిజం మాత్రమే ఆర్థిక అంతరాలు లేని సమాజాన్ని సృష్టిస్తుందని, కమ్యూనిస్టు ప్రణాళిక పేర్కొందని, ఇది అందరికీ ఆచరణీయమని పేర్కొన్నారు. సోషలిజం సాధించడం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, కొత్త నర్సింలు, ముధం అరుణ్, పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు

- ప్రకృతిసిద్ధంగా లభించే కల్లునే సేవించాలి
- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం
- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హానికరమే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమెమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ,



విస్కీ, బీర్లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హానికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు.ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సి అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను గెలిపించండి

- గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్

**మంథని, (జనంసాక్షి) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు అమరగాని నరసయ్య గౌడ్ కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా. ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ అసిస్టెంటు ప్రొఫెసర్ గా వివిధ స్థాయిలో భోదన చేసిన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగరంగాలలో స్థిరపడటానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు వారిని విజ్ఞాన వంతులను చేయుటకు వివిధ మార్గాలలో కృషి చేశారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యాభోధనతో పాటు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారని, స్వయంగా పరిశోధనాత్మకమైనటువంటి పుస్తకాలను రచించి ప్రచురించినారని, పేద విద్యార్థినులను గుర్తించి వారికి విద్యాపరంగా ఆర్థిక సహాయం చేసారని. కరోన సమయంలో కరీంనగర్ మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లి, తండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు బాలికలకు తన వంతుగా సహాయంగా సన్నిహిత మిత్రుల ద్వారా విరాళాలు సేకరించి రూ. 3 లక్షల పై చిలుకు ఆర్థిక సహాయం అందించినారని బడుగు బలహీన వర్గాల నుండి మేధావిగా ఎదిగినటువంటి బీసీ గౌడ ముద్దుబిడ్డ డా



ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ కు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడని, డా పులి ప్రస్నన్న హరిక్రిష్ణ ఆశయాలను సిద్ధాంతాలు, సేవగుణములను లన్నింటిని పరిగణలోనికి తీసుకుని చట్ట సభలలో మాట్లాడే విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు కలిగి ధైర్యమున్న వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గోపా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, కార్యదర్శులు దూలం అంజయ్య గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కుక్కీస దేవేంద్ర గౌడ్ లు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రం పెద్ద కొడప్గల్‌లో తక్కడపల్లిలో కాదు

**పెద్ద కొడప్గల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నేడు (ఆదివారం) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రెసిడెన్షియల్ గురుకులాల ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ సునీత తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్ లో పరీక్ష కేంద్రం పేరు తక్కడపల్లి అని ఉంటుందని, విద్యార్థులు ఆందోళన చెందవద్దన్నారు. పరీక్ష సమయం కంటే గంట ముందు పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలపై లబ్ధిదారులకు అవగాహన

**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**మండలంలోని అచ్చయాపల్లి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలపై ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొదటి విడతగా ఎంపిక చేసిన అచ్చాయపల్లి గ్రామంలో 96 మంది అర్హత కలిగిన ఇందిరమ్మ దరఖాస్తుదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే విధానంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.నిర్మాణంలో బిస్మెంట్ లెవెల్ రాగానే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని,లబ్ధిదారుల ఇల్లు నిర్మాణం పూర్తయిన విధానాన్ని బట్టి దాఫలవారీగా డబ్బులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అశోక్,గ్రామ ప్రత్యేక అధికారి పిఆర్. ఏఈ.పిచ్చయ్య పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాములు, దరఖాస్తుదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి ఇద్దరు పిల్లల అదృశ్యం

**తాడ్వాయి,(జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామంలో తల్లి ఇద్దరు పిల్లలు అదృశ్యమైనట్లు తాడు వాయి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు గ్రామా నికి చెందిన చెవిటి రేవతి (24 )ఇద్దరు పిల్ల లు రిత్విక్, రియాన్సీ అదృశ్యమైనట్లు ఆయన తెలిపారు ఈనెల 19న ఉదయం ఇంట్లో నుంచి భర్త రంజిత్ బయటకు వెళ్లిపోయాడు సాయంత్రం గొర్రెలు మేపుకొని తిరిగి ఇంటికి వచ్చే సమయానికి భార్య పిల్లలు కనిపించకుండా పోయారు ఎక్కడ వెతికిన వారి ఆచూకీ లభిం చలేదు దీంతో భర్త రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై వివరించారు.



# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలి

- దశరత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. సిపిఐ ఏఐఎస్ఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టబద్రుల ఎన్నికలలో అల్పోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి. మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్. పట్టబద్రుల అభ్యర్థి ఆయనకు భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ నిర్వహిస్తున్నందున పట్టభద్రులు పొందిన వారు ఆయన అనేక విద్య సమస్యలు సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నరేందర్ రెడ్డిని కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ పూర్తిగా మద్దతివ్వడం జరుగుతుందని. అందులో భాగంగా విద్యారంగంపై అనుభవం ఉన్న నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టబద్రులు ఆలోచించి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో ఒకటో నెంబర్‌పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఏఐఎస్ఎఫ్ భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ పట్టబద్రులకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, నిఖిల్,, సంపత్, జస్వంత్, రాజు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# క్యాలెండర్ ఆవిష్కరణ

**పిట్లం,ఫిబ్రవరి21,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో శనివారం ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను చేనేత సహకార సంఘం సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్,పిట్లం నీలకంఠ సమాజ అధ్యక్షుడు మరగల దయానంద్,పద్మశాలి సంఘం ఉపా ధ్యక్షుడు గూడ నరసింహులు,దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెవుల శ్రీనివాస్,చేనేత సంఘం సభ్యులు, మరగల రాములు, సన్నపుల దత్తు,బైరోళ్ళ రోహన్,దోమల్వార్ శ్రీకాంత్, మర్గల శ్రీనివాస్, పెంట్ రామ్ సప్తగిరి వెంకటేష్,అన్నం నందు,సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

- పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని గెలిపించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా శనివారం సుల్తానాబాద్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తుందన్నారు.గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు.పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్,దున్నపోతుల రాజయ్య, ఊట్ల రమ, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.

# ఎంపీ అరవింద్‌కు పసుపు కొమ్ములతో సన్మానం




**మల్లాపూర్, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** మండల కేంద్రంలో శనివారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పర్యటించారు. బీజేపీ కార్యకర్త గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీని పసుపు కొమ్ములతో సన్మానించారు. ఆయన వెంట జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున రెడ్డి, మండల బీజేపీ నాయకులు, బైన ప్రశాంత్, ఎర్ర రాజు,ఎర్ర లక్ష్మి, పాల్గొన్నారు.

## జోరుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల ప్రచారం



**బోయిన పల్లి, (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయిన్ పల్లి మండలంలోని కోరేం దుండ్రపెల్లి అనంత పల్లె బూరుగుపల్లి గ్రామాలలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ నాయకుల అందరం కలిసి పట్టబద్రుల దగ్గరికి వెళ్లి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్య త ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రవీందర్,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య, జంగం అంజయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు రోమాల అజయ్ మాజీ ఎంపీటీసీలు సంభా లక్ష్మీరాజ్యం ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సావన పల్లి రవి, బచ్చు అశోక్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా జనహితం ప్రచారం

**ఇబ్రహీంపట్నం,(జనంసాక్షి) :**ఫిబ్రవరి 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉస్మానియా యూనివార్సిటీ బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, అమ్మక్కపేట,తిమ్మాపూర్,ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది జె.డి.సుమన్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్యునికి మధ్యన జరుగుతున్నాయని అన్నారు. పట్టభద్రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విధాలుగా సరైన అభ్యర్థి అయినా ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటేసి మద్దతుగా నిలవాలన్నారు. ప్రసన్న హరికృష్ణ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్నప్పటి నుండి అన్యాయలను ప్రశ్నించే వాడని, లక్షలాది మంది విద్యార్థులకు గైడెన్స్ ఇస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారాని గుర్తు చేసారు. మండలిలో విద్యార్థి,నిరుద్యోగుల గొంతుకగా ప్రసన్న హరికృష్ణ ఉంటడని మిగితా అభ్యర్థులు కేవలం వాళ్ళ రాజకీయ,వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేమురి నరేష్, నవ్వోటు రాజేందర్,రఘు, మహిపాల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# టీజి సెట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**పెద్దపల్లి,(జనంసాక్షి) :** ఈ నెల 23న జరిగే టీజి సెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం గోదావరిఖనిలో ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే టీజీ సెట్ పరీక్షకు 528 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకుని,అందులో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు.పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ రైటింగ్ ప్యాడ్ బాల్ పాయింట్ పెన్ లాంటివి వెంట తీసుకొని రావాలని, పరీక్ష ప్రారంభమయ్యే ముందు బబ్లింగ్ విషయంలో కొన్ని సూచనలు ఇవ్వబడతాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బూడిద అక్రమ రవాణా ద్వారా

## కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి



**గోదావరిఖని, (జనంసాక్షి):**రామగుండం ఎన్టీపీసీలో బూడిద అక్రమ రవాణా ద్వారా కోట్లాది రూపాయల చేతులు మారుతున్నాయని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి చేసిన ప్రకటనను నిరూపించేందుకు ఎలక్ట్రానిక్ మీడియాతో నిజ నిర్ధారణకు సిద్ధపడిన సందర్భంగా ఆయనను పోలీసులు అక్రమంగా శనివారం అరెస్టు చేసి జైపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అధికార పార్టీ నాయకులు అవినీతిని అంగీకరించినట్టు అని టీబీజీకెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి,అధికార ప్రతినిధి పర్లపల్లి రవి పేర్కొన్నారు.వారి వెంట టిఆర్ఎస్ నాయకులు జేవి రాజు,కేశరం కాంట్రాక్టు సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్, మద్దికుంట శంకర్, ఉప్పు కుమార్, గడాపురం కళ్యాణ్, మేకల శ్రీనివాస్, కందుకూరి రాజు, బొడ్డు రమేష్, కండే స్వామి, పెద్దపల్లి నాగరాజు,రంగు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# 15.904 కేజీల గంజాయి పట్టుకొన్న రామగుండం పోలీసులు

- దాని విలువ రూ.7,95,200



**రామగుండం, (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని శామీర్‌పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడానే రామ గుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ గోదావరిఖని ఏసీపీ రమేశ్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ చేసే క్రమంలో రామగుండం రైల్వేస్టేషన్‌లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఓక వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళుతుండడంతో అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది.దీంతో అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా తను శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామకృష్ణ అని రెండు లగేజీ బ్యాగులలో గంజాయి తో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగాను అని తెలపడం జరిగింది. రెండు బ్యాగులలో 15.904 కేజీల గంజాయి, దాని విలువ రూ.7,95,200/గా గుర్తించడం జరిగింది.ఎస్ఐ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్‌కి సమాచారం అందించి గంజాయిని సీజ్ చేసి తీగుళ్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది.కాగా గంజాయి రవాణా, విక్రయాలతో పాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఈ టాస్క్‌లో పోలీసు సిబ్బంది సంపత్, నరేష్, బాణయ్యలను సీపీ, ఏసీపీ, సీఐలు అభినందించారని ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రసన్నను గెలిపించాలి



గోదావరిఖని, (జనంసాక్షి):ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్నహరికృష్ణకు మద్దతుగా అశోకా ఆన్‌లైన్ అకాడెమీ చైర్మన్ పాలకూరి అశోక్‌కుమార్ శనివారం గోదావరిఖని పవర్‌హౌస్‌కాలనీలో గల లైబ్రరీలో విద్యార్థులను, నిరుద్యోగులను కలిసి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి ప్రసన్నహరికృష్ణ నిరుద్యోగులకు చేసిన సేవలను వారికి వివరించారు. నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రశ్నించే గొంతుక అయిన బలహీన వర్గానికి చెందిన ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.